సాహితీస్రవంతి

కథానిక:

అలలకడలి

రాకలో పుస్తకాలు నర్ది అలసటగా నిట్టూర్చింది సుజాత.

సుజాతకు రోజూ ఆదొక పని:-

సుజాతనట్టిన చెమటని-దుపులను కొంగుతో అద్దుకొని కిటికీలోంచి రోడ్‌వైపు చూసింది.

దావల (రోటమాలి) చుట్ట బిగి నడుముకు రోడ్‌మీద వచ్చిపోయే వాళ్ళను చూస్తూ కూర్చున్నాడు. అతని ముఖంలో ఏదోతృప్తి-దానికి ముగింపు లేదనిపిస్తుంది.

ప్రతిరోజూ సాయంత్రం సుజాతకు కనిపించే దృశ్యం అది-

'అప్పుడే రారేమో..!' అనుకుంటూ అన్యమనస్కంగా అక్కడే కుర్చీలో కూర్చుంది. ఉక్కపోతకు చెంగుతో విసురుకుంటూ ఆలోచనల్లో పడింది.

'అదివారమైనా సంతోషంగా గడుస్తుందేమో ననుకుంది తను. ఏం మనిషి? తన లోకం తప్పితే యితరుల గొడవే పట్టించుకోరు. అప్పటికీ వెళ్ళేటప్పుడు గుర్తుచేసింది - సాయంత్రం కొంచెం తొందరగా వచ్చెయ్యమని, హుస్సేన్ సాగర్ చూద్దామని తమ ఎస్కర్షనుచో అనుకుంటుంది. దానికి ప్రతిపాని 'ఉం' అ టూ పుడాయిస్తారే కాని తన సంగతి పట్టించుకోరు. అసలు తను వారికి గుర్తుంటే యిప్పటికే రావలసింది. క్లబ్బుల్లో పోయిగా కాలక్షేపంచేస్తూ వుంటారు. ఇక్కడ తనూ.....?

సుజాత లేచి నిల్చొని తిరిగి రోడ్‌మీదకి దృష్టి సారించింది.

'తన కిది క్రొత్తకాదు. వచ్చినప్పటినుంచి అదు నెలల నుంచి చూస్తూనేవుంది. వారిలో ఏ మార్పూ మార్చు రావడం లేదు. వారిముందు ఏదైనా అనడానికి తనకేమో నోరుండదు. తన బలహీనతను వారింతగా ఉపయోగించుకు టారనుకుంటే ఎప్పుడో ముఖం మీద అనేసేది. వారు తన గొప్పతనం క్లబ్బుల తిరుగుకాదు. శ్రీకోసం అందరికీ సాయం చేస్తారు. కాని ఇంతగా అడిగినా తనకు హుస్సేన్ సాగర్ చూపించడు. 'ఏమ-డీ-!' అనంటే పోనీ! నువ్వెళ్ళి చూసి రాకూడదూ!' అనంటాడు. వారుండి మాత్రం ఏం లాభం? తనేవెళ్లి చూసేదైతే వారి నెందుకడుగుతుంది-?'

'హుస్సేన్‌సాగర్ ఎంత అందమైన ప్రదేశమో అది-!'

"వారు ఇక ఇప్పుడేరాడు. తనిక హుస్సేన్ సాగర్ చూడడు. ఇవ్వాళ్ళ అదగాలి-అసలు వారి ఉద్దేశ్యమేంటో-?"

గాలికి అపహాయతతో కదిలే మబ్బులా అయిపోయింది. సుజాత కోసంగా అక్కడి నుంచి గబగబ బాత్‌రూంలో వెళ్ళి తలుపు బిడాయించుకుంది.

"అసలు హుస్సేన్ సాగర్ పేరు వినగానే తనలో ఏదో బుకూహలం - తను దాన్ని మాటల్లో చెప్పలేంది. వెళా...చూడాలి... కాని ఎలా? వారితోనే వెళ్ళాలి...! వారే చూపించాలి. ఎప్పుడొస్తారో?"

అవస్థపడ్తూ స్నానం ముగించింది సుజాత. జడ వేసుకుంటుంటే తిరిగి మొదలయ్యాయి ఆలోచనలు.

"వారు పెండ్లిచూపుగా వచ్చినప్పుడు వారిని చూసి తను ఎంత ఉప్పొంగి పోయి ది! ఆ అందమైన విగ్రహం తనకు కాకుండా పోతుందేమోనని అసూయపడింది కూడా. ఆ రోజు వారి గురించి తను ఎంత త్యాగాలోచించుకుంది! త్యాగాటి బాధలో తన్మయురాలైంది. మనసులోనే పూజించింది వారిని. చిత్తచోరులై ఏడిపించి వివాహమాడాడు చివరికి. ఎంత చిలుపను ప్రసాదించాడు తనకు! గర్వపడ్డది తను. గర్వంగా స్నేహితులతో చెప్పుకుంది వారి గురించి. కాని వీరు ఇలా ప్రవర్తిస్తారని ముందే తెలిస్తే..తెలిస్తే- తను ఒప్పుకునేది కాదేమో! వీరింత గడుసు వాళ్ళని ఊహించలేకపోయింది. హుస్సేన్ సాగర్ చూపాలనుకుంటే - ఎందుకు సుజా' నువ్వు బాధపడ్డావు?' అన్నాడు. అసలు తనకెందుకూ బాధ? హుస్సేన్‌సాగర్ చూడ లేదని తప్పితే మరో బాధ తనలో ఏముంది? నిజంగానే వారిగురించి తనుపడ్తున్న బాధ అర్థమైతే, అర్థం చేసుకోగలిగితే తనను హృదయంలో దాచుకునేవారు. అసలు 'సుజాత' అనే వ్యక్తి యీ యింట్లో వుందని తెలిసినా బాగుండేదేమో-!'

సుజాత తిరిగి లోనికొచ్చి కూర్చుంది.

కాలం మందకొడిగా నిమిషాలు, గంటలై పరుగెత్తుతు-ది. సుజాతఆలోచనలుకూడాఖంతం లేకుండా పరుగెడుతున్నాయి.

మనసులో ఆక్రోశం పెడగుడుతూ వచ్చింది. తనున్న వాతావరణం గుర్తుకొచ్చేసరికి కండ్ల వీళ్ళు తుడుచుకుంది.

'ఒంటరిగా తను ఎంతకాలం యిలా నిరీక్షిస్తూ గడపాలి? వారు దగ్గరుండి ఎన్నిమాటలన్నా సహించగలది తను. కాని రోజూ యీ నిరీక్షణ - తనవల్లకాదు వారికోసం తను యింతింత రాత్రివరకు మేలుకువతో ఎదురుచూస్తుంటుంది. ఇంత త్యాగం యీ రోజుల్లో ఎవరు చేయొచ్చు..? కాకపోతే తనూ ఒక స్నేహితుడిని దొరికించుకుని క్లబ్బులు, సినిమాలు తిరగాలి. అయినా ఆ రోజు వారు బాధపడుతుంటే సహించగలదా తను? లేదు తను సహించలేదు. శ్రీకి అలాంటి మనస్సివ్వలేదు భగవంతుడు. వారంటే ప్రాణం విడుస్తుంది తను. మరి తన మీద వారికి ఎంత ప్రేముందో ఎవరికి తెలుసు? ఈ క్షణం వచ్చి తనను హుస్సేన్‌సాగర్ తీసుకెళ్ళవచ్చు-'

ఎటూపోలేక వారి తిరుగుడే తనకు నచ్చడం లేదు. కొందరికి పీచు మరెవరైనా...? ఛీ-! తనకిదేం ఆలోచన? వారిని ఒక్కసారే ఇలా పడనిస్తూ ఆలోచిస్తుందేమిటి యీవాళ? తన అంతరంగికం ఎవరికైనా తెలిస్తే...? వారికే తెలిస్తే...? 'అదేమిటి సుజా! నీకా ఆలోచన ఎలా వచ్చింది?' అనంటారేమో! అప్పుడు తను మాత్రం ఏం సమాధానం మిస్తుంది? తనకెలివితక్కువన తనానికి నిగుడక తప్పదు. అయినా వారా సమయంలో తనను పగ్గరికి తీసి లాలించరూ?'

సుజాత ఓ మూలి గోడ గడియారంవైపు చూసింది. తొట్టుది కావస్తుంది. మరాకసారి రోడ్‌మీదికి చూసి కూర్చుంది.

"వీరింకా ఎప్పుడొస్తారబ్బా? హుస్సేన్ సాగర్ యింకేం చూస్తుంది తను! వారొచ్చేసరికి యింకెతర్కాలి గడుస్తుందో? అసలు రాజకుమారి వచ్చినప్పటినుంచి వారిలో చాలా మార్పులొచ్చాయి. అసలు శరీరకు ఆరోగ్యం లేనంతమాత్రాన వారు తన ఆరోగ్యాన్ని...ఛీ! పాడుగాను. తిరిగి తనకిలాంటి ఆలోచన వచ్చిందేం? తనది ఒట్టి మట్టిబుర్ర. అసలు ఏమీ ఆలోచించకూడదు. వారే వస్తారు."

సుజాత ఓ క్షణకాలం ప్రవంతంలో వచ్చి తల పట్టుకుని కూర్చుంది. కాసేపు క్షణంలోనే నింగినుంచి జారిన నక్షత్రంలాగ తిరిగి తన ప్రపంచాన్నంతా మరచి దూరాన్ని పెంచుకుంది.

"అయితే ఇప్పుడు ఆ రాజకుమారి యింటికే వెళ్ళి వుంటారు. వారు తన ఆ తప్పు కూడా ఆలోచించరు-వీరు మనసును అదుపులోకి పెట్టుకుని వ్యవహరించరు. ఉదయం వెళ్తూ-వెళ్తూ దావలను కూడా తీసుకెళ్లారు. ఎందుకు-? దేనికై వుంటుంది-!"

సుజాత ఏదో గుర్తుకొచ్చినట్లు గబుక్కున లేచివెళ్ళి దావలను పిలిచింది.

"ఏం రా? ఉదయం అయ్యగారితో ఎక్కడికెళ్ళావు-?"

'అదేనండి-చిన్నమ్మాయిగారికి పట్టిన్వస్తానికి-!"

"సంధ్రా-? ఎన్ని తీసుకెళ్లావేంటి-?"

"ఎన్నేంటి అమ్మగారు-అయ్యగారి చేయి మీకు తెలియదూ?"

"వరే—నువ్వెళ్లు—"

దావల వెళ్లిపోయాడు.

సుజాత ఆలోచనలో పడక గదిలో కెళ్లి మేను వాల్చింది.

'ఉహూ(- యిదా సంగతి? అయితే వీరిలాగే ప్రవర్తిస్తారా-? తన అవసరాలు వుంటాయి. అక్కడే తిని యిక ఏ అర్ధరాత్రికో ఎన్నడైనా ఆలోచించారా? తనకేదైనా అవసరమొస్తే ఆతోటమాలి పెద్దవాళ్ళే చెప్పించుకో వాలి అనలు వీళ్ళను నమ్మటంలో అర్థంలేదు. ఏ కోరికా తీరదు. ఏ ఆశా నెరవేరదు. తన కెన్ని ఆశలు? కాని అంతా చీకటి - అస్సి వదులుకోవాలి. చూడలేని తీరాల్లో ఏముందో ఎలాంటి శక్తి దాగుందో-?'

సుజాత తిరిగి లోనికొచ్చి కూర్చుంది.

కాలం మందకొడిగా నిమిషాలు, గంటలై పరుగెత్తుతు-ది. సుజాతఆలోచనలుకూడాఖంతం లేకుండా పరుగెడుతున్నాయి.

మనసులో ఆక్రోశం పెడగుడుతూ వచ్చింది. తనున్న వాతావరణం గుర్తుకొచ్చేసరికి కండ్ల వీళ్ళు తుడుచుకుంది.

'ఒంటరిగా తను ఎంతకాలం యిలా నిరీక్షిస్తూ గడపాలి? వారు దగ్గరుండి ఎన్నిమాటలన్నా సహించగలది తను. కాని రోజూ యీ నిరీక్షణ - తనవల్లకాదు వారికోసం తను యింతింత రాత్రివరకు మేలుకువతో ఎదురుచూస్తుంటుంది. ఇంత త్యాగం యీ రోజుల్లో ఎవరు చేయొచ్చు..? కాకపోతే తనూ ఒక స్నేహితుడిని దొరికించుకుని క్లబ్బులు, సినిమాలు తిరగాలి. అయినా ఆ రోజు వారు బాధపడుతుంటే సహించగలదా తను? లేదు తను సహించలేదు. శ్రీకి అలాంటి మనస్సివ్వలేదు భగవంతుడు. వారంటే ప్రాణం విడుస్తుంది తను. మరి తన మీద వారికి ఎంత ప్రేముందో ఎవరికి తెలుసు? ఈ క్షణం వచ్చి తనను హుస్సేన్‌సాగర్ తీసుకెళ్ళవచ్చు-'

ఎటూపోలేక వారి తిరుగుడే తనకు నచ్చడం లేదు. కొందరికి పీచు మరెవరైనా...? ఛీ-! తనకిదేం ఆలోచన? వారిని ఒక్కసారే ఇలా పడనిస్తూ ఆలోచిస్తుందేమిటి యీవాళ? తన అంతరంగికం ఎవరికైనా తెలిస్తే...? వారికే తెలిస్తే...? 'అదేమిటి సుజా! నీకా ఆలోచన ఎలా వచ్చింది?' అనంటారేమో! అప్పుడు తను మాత్రం ఏం సమాధానమ